SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

గోపాలాచార్యులు, డి.

అగస్త్య వైద్యము

చెన్నపురి, 1914

Record no. 504

Gōpālācāryulu, Ḍi.

Agastyavaidyamu

Cennapuri, 1914

Record no. 504

Bibliographic Record Target

గోపాలాచార్యులు, డి.

అగస్త్యవైద్యము / డి. గోపాలాచార్యులు గారిచే విరచితము.- చెన్నపురి : ఆయుర్వేద ముద్రాయంత్రము, 1914.

ii, 18, 8, 6 p. :port. ;19 cm.

Record no. 504

Gōpālācāryulu, Ḍi.

Agastyavaidyamu / Ḍi. Gōpālācāryulu gāricē viracitamu.- Cennapuri :Āyurvēda Mudrāyantramu, 1914.

ii, 18, 8, 6 p. :port. ;19 cm.

Record no. 504

2508

ఆయుర్వేదాశ్రమ గ్రంథమాలా—౫.

శ్రీమద్ధన్వంతరయేనమః.

అగస్త్యవైద్యము.

ఇది

చెన్నపురి ఆయుర్వేదకాలేజ్ ప్రిన్సిపాలును,
చెన్నపురి ధర్మ ఆయుర్వేద వైద్యశాలా ప్రధాన చికిత్సకులును,
శ్రీమత్పంచమజార్జి సార్వభౌమునిచే ప్రదత్తమగు
"వైద్యరత్న" బిరుదావళీ విరాజమానులు
నగు
ఆయుర్వేదమార్తాండ, భిషజ్మణి
పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. ఎస్.,
గారిచే విరచితము.

రిజిష్టర్డు-కాపిరైటు.] ౧౯౧౪. [వెల అణాలు ౪.

వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్యులు వారి స్వీయ

చెన్నపురి:

ఆయుర్వేద ముద్రాయంత్రమున ముద్రింపంబడి

౧౨, తంబుశెట్టివీధియందుఁగల

ఆయుర్వేదకలాశాలాభవనమున బ్రకటింపంబడియె.



వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లు,
ఎ. వి. ఎస్. అండ్ ఎ. ఎమ్. బి.

విజ్ఞాపనము.

దక్షిణాపథమునందుగల అగస్త్యసంప్రదాయము ననుసరించు చికిత్సకులు చేయు చికిత్సావిధానములు ఔషధనిర్మాణములు మొదలగు వానిని నే బలుమారు చూచుచుండుటచే నయ్యవి నాగార్జునాది రసతంత్ర ప్రక్రియలకంటె భిన్నములగునట్లు దెలియవచ్చె. అయ్యవి రసతంత్ర ప్రక్రియావిభాగములకన్న నెట్లు భిన్నములో యాభాగమంతయు తత్సంప్రదాయజ్ఞులవలన దెలిసికొన చిరకాలమునకు పూర్వమే ప్రయత్నించితిని. ఆసంప్రదాయము ననుసరించియుండు గ్రంథముల విమర్శనమువలన అగస్త్యసంప్రదాయము నాగార్జునాది రససంప్రదాయముకంటె భిన్నమని నేజేసినకృషివలన దెలిసికొంటి. నే దెలిసికొనిన ఈ భాగములను అందరకు దెలిపిన బాగుండునని యోచించుతరి భగవత్ప్రేరణచే **1918** వ వత్సరము ఏప్రియల్ **18-19** తేదులయందు బొంబాయి మహాపట్టణమున జరిగిన అఖిల భారతవర్షీయ ఆయుర్వేద మహాసభా ద్వితీయవార్షికోత్సవమున నే నాసభ కగ్రాసనాధిపతిగనుండుట సంభవించె. అట్టి మహాసమయమున నిట్టి నవీన విషయముల నిర్చంచుట ముఖ్యమని తలచి నాయుపన్యాసమున కొంతవరకు నీయగస్త్యవైద్యసంప్రదాయమునుగురించి ముచ్చటించితి. ఆసభ కేతెంచినవారలు ప్రాయికముగ నౌత్తరీయులగుటచే నిట్టి సంప్రదాయమొకటి కలదాయని విస్మయమందినవారలు కొందరును ఇది కేవల మాయుర్వేదమున జేరిన సంప్రదాయము కాదనువారు కొందరునై బయలుపఱచిరి. వారలకందరకును నా దెలిసిన కొలందిని అగస్త్యసంప్రదాయమందలి ముఖ్యభాగములు నాగార్జునాది రసతంత్రముకన్న ఉత్తమములని బోధపఱచితిని. నాటినుండియు అనేకులా

ప్రాంతములవారు ఉత్తర ప్రత్యుత్తరముల మూలమున ఈసంప్రదాయములను గురించి చర్చజరిపిరి. దానంజేసి యీయగస్త్య సంప్రదాయమును గురించి నేనును కొంత యధికపరిశ్రమ జేయవలసివచ్చినది. అందు నేజేసిన పరిశ్రమను మన యాంధ్రసోదరులకు దెలుప కుతూహలినై యుండ అస్మత్ప్రియమిత్రులును ఆంధ్రదైనిక పత్రికాస్థాపకులును దేశబాంధవులున్ను అగు శ్రీకాశీనాథుని నాగేశ్వరరావు పంతులవారు తమ యాంధ్రపత్రికయొక్క యైదవ సంవత్సరాది సంచికకీ విషయమును వ్రాసి ఈయగోరిరి. వారి యపేక్షను బూర్తిజేయ నీవిషయము నొకవ్యాసముగ వ్రాసితిని. అద్దాని నాంధ్రపత్రిక అయిదవ సంవత్సరాది సంచికయందు **1914** ఏప్రిల్ మాసమున ముద్రింపబడె. నవీనమగు నీవిషయమును పలువురు మిత్రులు కోరియుండుటచే గ్రంథరూపమున నీగ్రంథమాలయం దైదవగుచ్ఛముగ ముద్రించితిని. ఈవిషయము ప్రాచీనకాలమున సర్వజనవిదితమై యుండినను ప్రకృతకాలమున గగనకుసుమముం బోలియున్నయది. కాన నవీనమగు నా విమర్శనమునందు అనేకలోపము లుండవచ్చును. పాఠకమహాశయులు వానిని విమర్శించి దెలిపినచో విధేయతతో గొనుచున్నాడను.

25-5-14.
ఆయుర్వేదాశ్రమం
మదరాస్.

డి. గోపాలాచార్యులు.

అగస్త్యవైద్యము.

జగత్సృష్టికర్తయగు నా పరమాత్మ సర్వజనారోగ్యంబునకై యొసంగిన హేతు (రోగములు జనించుటకుం దగు కారణములు) లక్షణ (రోగములం జక్కంగం దెలుపు చిహ్నములు) ఔషధ (రోగసామాన్యమును నివర్తిచేయు వివిధచికిత్సోపాయములు) స్కంధత్రయాత్మకమై విరాజిల్లుచు ననాది యని ఖ్యాతిం జెందిన యాయుర్వేదము వివిధచికిత్సల సౌకర్యమునకై శల్యము శాలాక్యము మున్నగు నెనిమిది యంగములతో కూడియున్నను, "కాయచికిత్స" "శల్యచికిత్స" యను రెండు ప్రధానభాగములతో నిమిడియున్నది.

ఆయుర్వేదము దాని ప్రధానభాగములు.

అందు ఆత్రేయ అగ్నివేశ భేడాది మహర్షి ప్రణీతములగు కాయచికిత్సా బోధక తంత్రమునకు నాత్రేయ సంప్రదాయమని పేరు.

ఆత్రేయ సంప్రదాయము.

ధన్వంతరి సుశ్రుత ఔపధేనవ ఔరభ్ర గోపురరక్షిత ప్రభృతి మహర్షులచే విరచితమగు శల్యతంత్రము ధన్వంతరి సంప్రదాయమని తెల్పెడిని.

ధన్వంతరి సంప్రదాయము.

వైదికమహాయుగము మొదలు క్రమముగ నభివృద్ధిని బొందిన పై రెండు సంప్రదాయకములను నాయుర్వేదతత్త్వజ్ఞులు వైదిక వైద్యసంప్రదాయములని వాడెదరు.

రససంప్రదాయము.

తాన్త్రికయుగమున నాగార్జునాదులచే వృద్ధిని బొందింపంబడిన ఖనిజ వస్తు సమ్మేళనతోఁ గూడిన వైద్యకపద్ధతులకు తాన్త్రిక సంప్రదాయము లేక రససంప్రదాయమని వాడుకగలదు.

అగస్త్య సంప్రదాయము.

ఈ మూడు సంప్రదాయములకన్నను భిన్నముగ దక్షిణదేశమున విఖ్యాతమగు "నగస్త్యవైద్యము" అను వైద్యము గలదు. అయ్యది పైమూడు సంప్రదాయములలోఁ జేరినదియా లేక తద్భిన్నమా? ఇయ్యది యేకాలమునుండియారంభమైనది? దీనిమూలప్రవర్తకులు వార్ల పరంపర మొదలగువానిని సంక్షేపముగ వ్రాయుచున్నాఁడను.

చరిత్ర.

సకలజనవంద్యులగు శ్రీరామచంద్రులు జననీజనకుల యాజ్ఞంగైకొని పదునాల్గు వత్సరములకాలము విదేశములఁ గడపుచు క్రమముగ నగస్త్యాశ్రమమునకు విచ్చేసినటుల శ్రీరామాయణమునంగల వాల్మీకి వాక్యరత్నములు సర్వజనవిదితములు. ఈ వాక్యతతిచే శ్రీరామమూర్తికన్నను మున్ముందు అగస్త్యులు దక్షిణాపథయాత్ర సలిపిరని తెలియుచున్నది. అగస్త్యమహర్షి దక్షి

ణాపథగమనమును సలిపిన యెంతకాలమునకు రామభద్రుండు అగస్త్యాశ్రమమునకు విచ్చేసెనో యాకాలమును మాత్రము నిర్ణయించుట కష్టతరము.

శ్రీరామాయణరచనను గుఱించియు రామ రావణుల యుద్ధమును గుఱించియు కాలమును నిర్ణయించుటలో చరిత్రకారుల యాశయములు పలుతెఱంగులఁ గానంబడినను శ్రీరాఘవుండును కుంభసంభవుండును సమకాలికులను విషయము పై కారణములచే సుస్పష్టము. జానకీజాని యగు నాశ్రీరాములు అయోధ్యను వదలి క్రమముగ లంకాపట్టణముఁ జేరువఱకును శోభించు మార్గమున నుండు దండకారణ్యమం దక్కడక్కడను తక్కిన మార్గమంతయును నగర రాజముల చేతను పురవరములచేతను మునిపల్లెలచేతను జనపదములచేతను శోభితమై మిక్కిలి యెక్కుడగు నాగరకతఁ జెందిన దని శ్రీ వాల్మీకి వాక్యములచే నూహింపఁదగును. మరియు రాక్షసరాజ మూర్ధన్యుం డగు దశాస్యుని రాజధానియందు పురవీథులను ప్రాకారములను ఉద్యానవనంబులను క్రీడాసరోవరంబులను అంతిపురంబులను అందలి స్త్రీసమాజంబులను వారి క్రీడలను కేవల స్వభావగుణములచే లోకోత్తరముగ శోభిల్లినట్టులు వాల్మీకిచే వర్ణింపంబడిన వాక్యజాలములు సర్వలోకవిదితములు.

ఈరీతి నాగరకతఁ జెందిన కాలమునం గల మనుజులకు మిథ్యాహార విహారములచే జనించి పలుతెఱంగుల నపాయము

లను గలిగించు రోగములకుఁ దగు చికిత్సారూపము లగు శమనోపాయంబు లుండుననుట స్పష్టము. ఆ శమనోపాయంబులు సుప్రసిద్ధాయుర్వేదీయ వైద్యకచికిత్స లనియె చెప్పకతప్పదు.

అనాదికాలమునుండియు ప్రజలయారోగ్యమును బాధించు వ్యాధి సామాన్యమును రూపుమాపుటకై యా పరాత్పరుని దయచే ననుగ్రహింపఁబడినది యాయుర్వేదము దక్క వేఱొండు లేదని ఋగ్వేదాదులయం దనేకచికిత్సా ప్రతిపాదక మంత్రరాజంబు లుద్ఘోషించుటచేతను ప్రపంచమునం గల వైద్యకపద్ధతులలో నాయుర్వేదీయ సంప్రదాయమే యనాది యని సకలదేశ చరిత్రకారులును వైద్యవిశారదులును తగు ప్రమాణముల నుదహరించుటం జేసియు నాయుర్వేదమే మొట్టమొదటిది యని యొప్పుకొనకతప్పదు.

దక్షిణాపథమున వానరవర్గములోఁ జేరిన కాయచికిత్స శస్త్రచికిత్సలయం దసమానుఁడై సర్వ సైనిక ప్రధాన చికిత్సకత్వమును వహించిన సుషేణుఁడు దశాస్యునిచే ప్రయోగింపంబడిన శక్త్యాద్యాయుధఘాతములచే మూర్ఛితుఁడైన లక్ష్మణుని సమ్మోహరహితునిఁగఁ జేయుటకై నస్యరూపముగ నుపయోగించిన "సంజీవకరణి" (మృతప్రాయు లగువారి నుజ్జీవింపంజేయు శక్తిగల యోషధుల) నుండియు, శస్త్రచికిత్సాప్రతిపాదక మగు "విశల్యకరణి" (శరీరమున గుచ్చుకొనిన బాణముల ములుకులను బైటికి వెడలించు శక్తిగల యోషధులు)

"సావర్ణ్యకరణి" (వ్రణప్రదేశములంగల చర్మమునకు యథాపూర్వమగు వర్ణము నిచ్చుశక్తిగల యోషధులు) "సంధానకరణి" (విఱిగిన యెముకలను జతపఱచు శక్తిగల యోషధులు) మొదలగువాని కృత్యములు స్వరూపములు మున్నగునవి స్పష్టముగ శ్రీరామాయణ యుద్ధకాండము 102 - వ సర్గయందు వర్ణింపంబడియుండుటచేత నాయుర్వేదీయ వైద్యకపద్ధతులు పై కాలమునకు ముందునుండియు ప్రచారములోఁ గలవని వ్రాయుట యనవసరము.

అగస్త్యాగమనమునకు ముందనార్యభూయిష్ఠమని తలఁచెడి కొందఱి మతముల ననుసరించి దక్షిణాపథమున ఆయుర్వేదీయ వైద్యకమార్గము లున్నవన్నఁ బలువురకు ఆశ్చర్యమును విస్మయమును గలుగకమానదు. ఇయ్యది కేవలభ్రమ యని తోచుచున్నది.

దశకంఠుండు పులస్త్యబ్రహ్మకు పౌత్రుఁడనియు నొకానొక సమయమున నీశ్వరునింగూర్చి సామవేదములచే స్తోత్రముఁ జేసె ననియు వీరి మరణానంతరము విభీషణుఁడు ఉత్తరక్రియలం జేయుసమయమున ఆర్యులలో యాగాదిక్రతువులం జేసినవారికిఁ జేయురీతిని ఆహితాగ్ని సంస్కారములను జేసె ననియు, మతంగ శరభంగాది మునిపల్లెలతోడను మార్గము గూడియున్న దనియు వర్ణితములగు వాల్మీకిపుంగవుని వాగ్గుంభనలు ప్రబలముగఁ గనంబడుటచేతను అగస్త్యుని యాగమన

మునకు చిరకాలమునకు పూర్వమే యల్ప సంఖ్యాకులగు నార్యులు వచ్చియుండినం గాని పై యార్యసంప్రదాయక చిహ్నాలు గలిగియుండవని ఇక్కాలపు చరిత్రకారులు గొందఱు నుడువుటచేతను, విమర్శితమగు అగస్త్య సంప్రదాయ మందును ఆర్షవైద్యమున ప్రధానప్రమేయములగు వాత పిత్త కఫములనెడి దోషత్రయమునె యాధారపఱుచుకొని ద్రవిడ వైద్యగ్రంథము లన్నియుఁ గానంబడుటచేతను, నింక ననేక కారణాంతరములచేతను నీ దక్షిణభూభాగము శ్రీ యగస్త్య చరణకమల సంస్పర్శము గలుగుటకు పూర్వమే యార్యభూయిష్ఠమనుట విశదమగుచున్నది.

అల్పసంఖ్యాకులగు నార్యులచే నావృతమగుటచేత నెట్టి యభివృద్ధియు నార్యవిద్యలకుఁ గలిగియుండుట కవకాశము లేకుండెను. అగస్త్యమునివరుండు వచ్చినపిదప వారి నిజవిద్యా ప్రభావము లన్నిటిచేతను దక్షిణాపథమున భాష మొదలు సమస్తవిద్యలను సంస్కరించుట కారంభించెనని తోఁచుచున్నది.

అందు వైద్యకసంస్కారము సర్వజనుల కత్యంతావశ్యకమైన దగుటచే క్రమముగ నార్యవైద్య సాహాయ్యంబున మూలికలయొక్కయు ఖనిజములయొక్కయు జ్ఞానము వినియోగములు ప్రక్రియలు మొదలగునవి సంస్కారపూర్వకమగు నభివృద్ధిం గాంచె. పిదప నా ప్రవర్తకులయొక్క సంఘమును

పరంపరలను నేర్పఱిచి కట్టుఁబాట్లను జేసెను. దానంజేసియె యీ ద్రవిడదేశమున నభివృద్ధిని బొందించిన పై వైద్యకపద్ధతు లన్నిటికిని "అగస్త్యవైద్యము" అను నామధేయముచే నిచ్చటి వైద్యలోకంబున వ్యవహారము గలిగె.

అగస్త్యసంప్రదాయ పరంపర.

ఈశ్వరుఁడు పార్వతికిని పార్వతి నందీశునకును నందీశుఁడశ్వనీదేవతలకును వారలు ధన్వంతరికిని ధన్వంతరి యగస్త్యులకును అగస్త్యులు పులస్త్యులకును అతఁడు తేరయ్యార్ కును వీరు ఊహామునికిని క్రమముగ నీ వైద్యతంత్రము నుపదేశించినట్టు లిందలి గ్రంథముల గానవగును.

తన్త్రిప్రవర్తకులు.

ఈ సంప్రదాయ ప్రవర్తకులు నలుపదియెనిమిది మంది యని కొందఱును మఱికొందఱు ఇరువది మంది యనియు ఇంకను కొందఱు పదునెనిమిదిమంది యనియు భిన్నమతములు సూచించిరి. ఈరీతి భిన్నమతములున్నను పదునెనిమిదిమంది యను పక్షమునే అందఱు నంగీకరించినట్టులును ఈ తన్త్రిప్రవర్తకు లందఱకును సిద్ధులని పేరు గల్గినట్టులును దెలియుచున్నది.

పదునెనిమిదిమంది సిద్ధులు.

నందీశ్వరర్, అగస్త్యర్, మత్స్యముని, పిడినాక్కీశర్, పులస్త్యర్, పుంశుండర్, కరువూరార్, తిరుమూలర్, చట్టముని, రోమరుషి,

భోగర్, బ్రహ్మముని, సుందరర్, వామదేవర్, తేరయ్యార్, కపిలర్, కమలముని, కొంగణర్ అను నీ పదునెనమండ్రును ఈ సంప్రదాయప్రవర్తకు లని యందఱు నంగీకరించినట్టులు ఊహాముని మొదలగువారి గ్రంథములచేఁ దెలియుచున్నది.

రెండువిధముల సిద్ధులు.

వీరిలో నగస్త్య పులస్త్య ధన్వంతరి నందీశ ప్రభృతి సంస్కృత భాషామయములగు వ్యావహారిక నామములు గలవారలు ఆయుర్వేద వైదికవైద్యమునను తాంత్రికవైద్యమునను సమర్థులనియు కరువూరార్ చట్టముని తేరయ్యార్ పిడినాక్కీశర్ పులిప్పాణి భోగర్ మొదలగు ద్రావిడనామధారులు ద్రవిడదేశజ మగు అగస్త్యసంప్రదాయ రసవైద్యక ప్రవర్తకులనియు వారివారి గ్రంథముల విమర్శనమునుండి తేటపడుచున్నది.

మఱియు సాంస్కృతిక తాంత్రిక వైద్య రచనా పద్ధతులు దెలిసినవారిని "వడ" (ఉత్తరము) సంప్రదాయజ్ఞులనియు కేవల ద్రవిడదేశ వైద్యకపద్ధతులఁ దెలిసినవారిని "తెన్" (దక్షిణము) సంప్రదాయజ్ఞులనియు వ్యవహరించెదరు. ఈ "తెన్" "వడ" సంప్రదాయములయందు సమర్థులగు సిద్ధులచే విరచితము లగు గ్రంథములఁ బరికించినచో నాత్రేయ ధన్వంతరి నాగార్జునాది సంప్రదాయ సమ్మేళన రూపముగ నుండు గ్రంథములం బోలెఁ గాన్పించుచున్నయవి.

అగస్త్య సంప్రదాయ ప్రవర్తకులచే విరచితములగు గ్రంథములయందలి జారణ మారణా ద్యుపాయములకును ప్రక్రియా పరిభాషలకును నాగార్జునుఁడు సోమనాథుఁడు మొదలగువారి పారిభాషిక పదములకును ప్రక్రియాభాగములకును జారణ మారణా ద్యుపాయములకును నెట్టిసంబంధము నున్నట్టు గానరాదు. మఱియు నీప్రక్రియాది భాగములు నాగార్జునాది రస తంత్ర సంప్రదాయముకన్న సులభతరములుగను గుణాధికములుగను గన్పట్టుచున్నవి.

అగస్త్యవైద్యస్వరూపము, దానిస్వతంత్రత.

ఆర్ష సంప్రదాయమున రోగ నిదాన శారీర శల్య శాలాక్యాది భాగములు ప్రత్యేకముగ నున్న విధముగ స్వతంత్రము వహించిన అగస్త్యసంప్రదాయమున ప్రకృతము బహిరంగముగ దొరకు గ్రంథములయందుఁ గానరావు ఈ గ్రంథములు ఆర్ష తాంత్రిక చికిత్సామిశ్రములగు గ్రంథములం బోలినవిగను వైదికవైద్య సంప్రదాయములతోడను ద్రవిడదేశజ రసతంత్ర సంప్రదాయములతోడను జేరియున్నట్టు విశేష గ్రంథముల విమర్శనలచేత తెలియుచున్నది.

ఈ యుభయ సంప్రదాయములయందలి గ్రంథములనందలి ప్రక్రియాది భేదములను సూక్ష్మదృష్టిచేఁ జూచిన నగస్త్య సంప్రదాయమే యుత్తమమనియు నాగార్జునాది రస తంత్ర సంప్రదాయమునకన్న భిన్నమైనదనియు స్పష్టము.

గుణపాఠములు, ఓషధి జ్ఞానము.

చికిత్సా సామాన్యమునకు ప్రధానాంగమగు గుణపాఠములయందు వైదికవైద్యులకన్న నీదేశజులు కేవలము ద్రవిడదేశమందలి యనేక మూలికలను భిన్నభిన్నరోగముల కుపయోగించుచు వాని మహిమలను "గుణపాఠము" లను గ్రంథములుగ రచించిరి. ఈ గుణపాఠములు ఆర్యసంప్రదాయమందలి గుణపాఠములయందు రస వీర్య విపాక ప్రభావగుణములను భేదోపాయములచే బోధింపఁబడు ప్రకారము లేక కేవలము ఆయావస్తువు లాయా రోగములం బోఁగొట్టునని మాత్రము గనఁబడుచున్నవి. వీనిని జూడ ద్రవిడదేశజులు వస్తుగుణములను నిరూపించునపుడు ఆర్ష సంప్రదాయకమార్గములకన్న భిన్నమగు నేమార్గములచేతఁ గనిపెట్టిరో తగినన్ని గ్రంథములు ప్రకృతము దొరకకపోవుటచేత వస్తుగుణనిరూపణమును గుఱించి విశేషముగ వ్రాయఁజాలకున్నాడను

రసశాస్త్రాభివృద్ధి.

కేవల చికిత్సా గ్రంథములు మాత్రము ఎక్కువగానున్నట్టు పైనఁ దెలిపియుంటిని. వానిలో వైదికవైద్య ప్రక్రియాభాగములను వదలి కేవలము రసతంత్ర సంప్రదాయములను గుఱించి ఇంచుక పరికించిన నయ్యవి నాగార్జునాది రసతంత్రములవలె మహారసములు సాధారణరసములు ఉపరసములు లోహములు రత్నములు అను భేదములచే వివరించినట్టు కనఁబడకున్నను ఖనిజ

వస్తు సామాన్యమును వదలక చెప్పినట్లు తోఁచుచున్నది. మరియు నాగార్జునాది రసతంత్రములకన్న క్షారములు, లవణములు, క్షారజద్రవములు (ద్రావకములు), విషసంయోగములు, పాషాణములు, రసకర్పూరములు, రసముల వికారమగు సౌవీరము వాని భేదములు, వాని విభాగములును, రసవాద ప్రక్రియాభాగములును విపులముగ వర్ణితములు. ఇట్టి విభాగములతోఁ గూడిన గ్రంథములు పెక్కులు గలవు.

పై బేర్కొనంబడిన యగస్త్యసంప్రదాయమందలి ప్రక్రియలలో గొన్నిటి నిచట వ్రాయుచున్నాడ.

జయనీరు.

యోగవిహితమగు భాగభేదముతో కూడిన క్షారలవణములు మొదలగువానిని సంయోగము చేసి యా సముదాయమును పాతాళయంత్రమున నుసిచి అయ్యది నియమితకాలమువఱకు భూమియందుంచి పిదప దానిని భూమినుండి పైకిఁదీసి యంత్రమును విప్పిననందుండి పైనఁ జెప్పంబడిన క్షారలవణముల సముదాయము ద్రవరూపముగఁ బరిణమించును. ఈద్రవమునే "జయనీరు" అని యీ సంప్రదాయజ్ఞులు వాడెదరు. ఇట్టి జయనీరులచేత శంఖపాషాణము మొదలగు పాషాణవర్గములను రసవర్గములోఁ జేరిన రసము సౌవీరము ఇంగిలీకము మొదలగు వానిని "చుఱుకు" అను సంస్కారముచే నిప్పునందుంచిన ధా[illegible]

రూపమును బొందక స్థిరముగనుండునట్లు చేయుదురు. ఈరీతి ప్రక్రియలచేత సిద్ధమగు శంఖపాషాణాదులను రోగములయందు స్వల్పప్రమాణముచేత నుపయోగించెదరు. ఔషధయోగముల యందును జేర్చుచుందురు.

ముప్పు.

భాగభేదములతోడం గూడిన యుప్పులు మొదలగు వానిం జేర్చి యోగోక్తమగు నోషధిరసములతో భావనచేసి పిదప నగ్నిచే పచనము చేయుదురు. ఈరీతి సంస్కారముచేత సిద్ధమగు సముదాయమును "ముప్పు" అని యీ సంప్రదాయపరులు వాడుదురు. ప్రాయికముగ దీనిని రోగములయందును గంధకాది భస్మములను జేయుటయందును పరిమాణభేదములచే వినియోగించెదరు.

అభ్రకభస్మము.

ఆర్షాది సంప్రదాయమున ననేక పుటములచేఁగాని నిశ్చంద్రికమును (తళుకు లేకుండుటను) బొందని వజ్రాభ్రికమును నీసంప్రదాయమువారు "కుక్కపొగాకు" లేక "నాయి పోహిలై" అను మూలికారసముచేత నూఱి 10, 12 పుటములువేసి నిశ్చంద్రికముగు సింధూరమును జేసెదరు. ఇది నాగార్జునాది తంత్రముల యందలి ప్రక్రియలచేఁ జేయఁబడిన యభ్రికసింధూరమునకన్న పెక్కుమడుంగులు గుణాధిక్యమని నామతము.

మైలుతుత్తమునుగాని సౌవీరమునుగాని కొన్ని మూలికల సాయంబున "డమరుక" యన్త్రింబున నునిచి యగ్నిచే పాకముచేయుదురు. నియమితకాలానంతరము యంత్రమునుండి భస్మమును గ్రహించెదరు. ఈ భస్మమును మిక్కిలి సూక్ష్మమగు మోతాదుచే పక్షవాతము సర్వాంగవాతము సర్వాంగశీతము మహోదరము మొదలగు వ్యాధులయం దుపయోగించెదరు. కొన్ని మోతాదుల యుపయోగపరచిన కొలఁది కాలములోపలనే నిరుపమానమైన గుణముల నిచ్చును.

గురుభస్మము.

ఈ రీతి బంగారు వెండి తగరము సీసము ఇనుము కాంతము శంఖపాషాణము తాళకము ఉప్పులు క్షారములు మొదలగువానిని మూలికా సాహాయ్యమున భస్మము సింధూరము కట్లు (బద్ధములు) ద్రావకములు మొదలగునవి చేయు నుపాయములు నీ సంప్రదాయమున పెక్కులు గలవని వ్రాయుట యతిశయోక్తి కాదు.

అగస్త్యసంప్రదాయ రసచికిత్సల స్వతంత్రము వానిగౌరవము.

పైనఁ జేర్కొనంబడిన భస్మసింధూర ద్రావకములు మొదలగునవి చేయు ప్రక్రియలు మొదలగునవి నాగార్జునాది రసతంత్రములయందున్న వానికన్న అధికములుగను, సులభతరములుగను నున్నట్లు తెలియుచున్నది. ప్రక్రియాభేదములతోపాటు

యంత్ర సంయోజనాదులయందును చాల భేదమున్నట్టు కనఁబడుచున్నది.

వ్యాపకము.

ఈ ద్రవిడసంప్రదాయక చికిత్సలు ప్రక్రియలు మొదలగునవి చెన్నపురికి దక్షిణదేశమునను సింహళము (యాళ్ప్పాణము) జాఫ్నా సింగపూరు బర్మా టిబెట్టు మొదలగు దేశములయందిప్పటికిని వ్యాపకములో నున్నట్లు దెలియుచున్నయది.

గ్రంథలు ప్తత.

ఈ సంప్రదాయ ప్రవర్తకులగు పార్వతీ పరమేశ్వరులు నందీశులు విశ్వేదేవులు అశ్వనీ దేవులు ధన్వంతరి మొదలగువారు రచించిన గ్రంథములు సంపూర్ణముగఁ గానరాకున్నను నక్కడక్కడనైనను కొన్ని ప్రతులు దొరకుట దుర్లభముగా నున్నది.

వడక్ తెన్ సంప్రదాయ గ్రంథపరంపర.

అగస్త్యులు తేరయ్యార్ చట్టముని భోగర్ కరువూరార్ పులిప్పాణి తిరుమూలరర్ మొదలగువారు సంస్కృతమునను ద్రవిడ భాషయందును రచించిన గ్రంథములు మాత్రము ప్రకృతము కొన్ని లభ్యములు.

అందు "అగస్త్యర్ ఆయుర్వేదం-ఆయరత్తైరనూఱు" అను గ్రంథమునందు వస్తుగుణములను, రస వీర్య విపాక ప్రభావములనెడు ఆర్షవైద్యకమార్గములవలెఁగాక కేవలము ప్రభావరూపమగు గుణములనే పదార్థములకుఁ జెప్పియున్నది.

అగస్త్యర్ ఆఱునూఱు. అగస్త్యర్ పరిపూర్ణం నానూఱు. అగస్త్యర్ వైద్యకావ్యం. అగస్త్యర్ చెందూరం. పులిప్పాణి అయినూఱు. భోగర్ ఏడునూఱ్. ఊహాముని ఆయరం. ఉరోమఋషి అయినూఱ్. తిరుమూలర్ నాడిశాస్త్రం. ఈ మొదలగు ననేకగ్రంథములు కేవలము ద్రవిడసంప్రదాయములతోడను ఆర్షతాంత్రికమిశ్రమములుగను వ్రాయఁబడియున్నవి.

వడసంప్రదాయ గ్రంథములు.

ఈ సంప్రదాయప్రవర్తకు లగు సిద్ధులు ఇరుతెఱంగుల భేదములు గలవార లని పైనఁ దెలిపియుంటిని. అందు అగస్త్యర్ ధన్వంతరి నిత్యానందసనాథులు మొదలగువారలు ఆర్షద్రవిడ సంప్రదాయములను దెలిసినవార లనియు సంస్కృత ద్రవిడభాషల గ్రంథముల రచించినట్లు అగస్త్యులు ఆయుర్వేద సూత్రములకు వ్రాసిన భాష్యమునుండియు నిత్యానందసనాథులు ఆయుర్వేదసూత్రమునకు వ్రాసిన వ్యాఖ్యానమునుండియుఁ దెలియుచున్నది.

తెన్ సంప్రదాయ గ్రంథరచన.

చట్టముని తేరయ్యార్ కరువూరార్ మొదలగువారలు ద్రవిడభాషామయగ్రంథములు మాత్రము రచించినట్లు గ్రంథపరిశీలనము నుండి విశదమగుచున్నది.

గ్రంథపరివర్తనము.

ఈ సిద్ధులలో కొందఱు సంస్కృతభాషయందలి యనేకార్ష వైద్యగ్రంథముల ననుసరించి ఆకాలముననె ద్రవిడభాషయందు కొంత గ్రంథ పరివర్తనము కూడఁ జేసినట్లు తేరయ్యార్ తిరుమూలర్ మొదలగువారి గ్రంథ సంచయమునుండి తెలియుచున్నది.

పౌర్వాపర్యవిచారణ.

ఆర్షవైద్యక సంప్రదాయమందును ద్రవిడసంప్రదాయమందును సమానమగు ధన్వంతరి అగస్త్యులు మొదలగువారిచే విరచితములకు సంబంధించిన పౌర్వాపర్యములను గుఱించి విమర్శనలు విశేషముగఁ జేయఁ దగుట యావశ్యకము. దాని విషయమగు చరిత్రాంశములు మిక్కిలి దుర్ఘటములు. సంప్రదాయకగ్రంథములు విరళప్రచారములు. ప్రకృతము సిద్ధముగ దొరకు గ్రంథములు కేవలము సాంకేతికపదభూయిష్ఠములు. ఉపమాద్యలంకారసహిత మగు ప్రాచీనద్రవిడభాషా విరచితములు. సంప్రదాయకముగ లక్ష్యలక్షణముల నభ్యసించిన విద్వద్వైద్యు లల్పసంఖ్యాకులు. సంప్రదాయక మగు ప్రక్రియాభాగములును సందేహాస్పదములు. గ్రంథముల ననుసరించి యథామతిగఁ జేసిన పరిశీలననుండి నాగార్జునాది రసతంత్రములకన్న నగస్త్య సంప్రదాయక రసతంత్రములు మున్ముందని తోఁచినను సిద్ధాంతముగఁ జెప్పుటకు ప్రకృతము అశక్యము.

రసతంత్ర స్వతంత్రత.

చిరకాలముగ ద్రవిడ సంప్రదాయముల నుండి గనుఁగొనిన విషయములకును నాగార్జునాది రస తంత్రములం గల పరిభాషాపదములు ప్రక్రియా విభాగములు విశ్వేదేవులంతోఁ గూడిన యపూర్వ సంప్రదాయ క్రమములు మొదలగునవి వేర్వేఱుగ నుండుటచేత ఉత్తరపథమున నాగార్జునాదులచే నభివృద్ధికిఁ దేఁబడిన రసతంత్రములకన్న ద్రవిడదేశమున నగస్త్యాదులచే వృద్ధి పొందించఁబడిన రసతంత్ర సంప్రదాయములు ప్రాచీనములనియు భిన్న మనియు తలఁచుచున్నాఁడను.

స్వాభిమతము.

ద్రవిడభాష నభివృద్ధి నొందించుటకు చిరకాలమునకు పూర్వ మనేక సంఘము లేర్పఱుపఁబడిన వనియు వేదాంతశాస్త్రము సంస్కృతమందుకన్న విపులముగఁ గల దనియు ద్రవిడభాష లగు ఆంధ్ర కర్ణాట కేరళాది భాషలకు మాతృభాష యనియు ననేక చరిత్రకారులు వ్రాసియుండుటచేతను ఇంక ననేక కారణములచేతను స్వాతంత్రమును వహించిన ద్రవిడభాషా మయమగు నగస్త్యసంప్రదాయము నాగార్జునాది రససంప్రదాయములకన్న మున్ముం దని తోఁచినను అట్టి సంప్రదాయకగ్రంథముల కూలంకషముగ విమర్శింపక యెట్టి సిద్ధాంతమును జేయుట

కళకర్తృఁడనై ప్రకృతము నాపరిశీలననుండి తెలిసికొనిన విషయములను సుజనులును విద్వత్పక్షపాతులును నగు మహాశయులకు విన్నవించినాఁడ.

ఆయుర్వేదమార్తాండ భిషఙ్మణి

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులు ఎ. వి. ఎస్.

వారిచే విరచితమగు

అగస్త్యవైద్యము

సమాప్తము.

ఆయుర్వేదాశ్రమ గ్రంథమాల

నియమములు.

ఆయుర్వేద వైద్యగ్రంథములను అందలి ప్రత్యేక ప్రత్యేక విషయములనబరగు శస్త్ర, గర్భిణి, రసాయన, ఓషధితత్వము, మొదలగు కొన్నిటిని నితరవైద్యపద్ధతులతోఁ జక్కఁగఁజర్చించి యాంధ్రభాషలో గ్రంథములుగ వ్రాసి ముద్రించెదను.

గ్రంథమాలయందలి గ్రంథములన్నియు జనోపయోగముకొఱకై ముద్రింపబడుచున్నందున సులభమైన వెలలకు నీయఁబడును.

ఆయుర్వేదాశ్రమ గ్రంథమాలలో బ్రచురింపఁబడు గ్రంథములన్నియు గైకొనుటకు నొప్పుకొనువారు శాశ్వతపు జందాదారులుగ నెంచఁబడుదురు.

శాశ్వతపుఁ జందాదారులకు మాగ్రంథమాలలోని మాధవనిదానమునకు తప్ప మిగిలిన గ్రంథములన్నిటికి నియమించిన ఖరీదులలో నొకరూపాయకు నాలుగు అణాలవంతునఁ దగ్గించి యిచ్చెదను.

శాశ్వతపుఁ జందాదారులుకానివారికి నిర్ణీతమగు వెలలకు నేమాత్రము తగ్గింపఁబడదు.

శాశ్వతపుఁ జందాదారులుగాని, శాశ్వతపుఁ జందాదారులు కానివారలుగాని యంచెకూలి (వి. పి. చార్జి) వగైరాలు భరింపవలెను.

మా గ్రంథమాలకు శాశ్వతపుఁ జందాదారులుగ నుండువారు ముందుగాఁ జందాధనమును నియ్యనక్కఱలేదు.

పుస్తకములు ముద్రణమైనతోడనే ముందుగఁ దెలియఁజేసి యాయా గ్రంథములను వి. పి. గాఁ బంపెదను.

శాశ్వతపుఁ జందాదారులుగాఁ గాఁదలచినవారు ప్రవేశము రుసుము క్రింద రు. 0—2—0 ల పోష్టుబిళ్లలను బంపుచు నిందుఁగనఁబఱచిన ప్రకారము గ్రంథమాలాధిపతులకు నుత్తరమును వ్రాసికొనవలయును.

అట్లు ప్రవేశము రుసుమును ముందుగాఁబంపక పుస్తకములను గోరువారికి ముందుగాఁ బంపెడు పుస్తకముల వీఁపీలో 2 అణాలను జేర్చి వసూలు చేయఁబడును.

ఆయుర్వేదాశ్రమ గ్రంథమాలలోని ప్రథమగుచ్ఛము

మాధవనిదానము.

“ప్రతిమనుజునివద్ద నుండదగిన వైద్యగ్రంథము.”

ఈగ్రంథము మధుకోశ, పంజికా, ఆతంకదర్పణాద్యనేక వ్యాఖ్యాతల యభిప్రాయములతోడను, చరక సుశ్రుత వాగ్భటాదుల మతానుసారముగాను మాచేత భాషాంతరీకరింపబడినదై, నిదానదీపిక యను నాంధ్రవ్యాఖ్యతోఁగూడిన మాధవనిదానము సిద్ధముగానున్నది. వైద్యుల సహాయములేకనే సులభముగ వ్యాధులను గుర్తించునటుల జేయుటయందు దీనిని మించిన గ్రంథ మింకొకటిలేదు. జ్వరము, అతిసారము, పాండు, సంజు, మొదలగు 100 ప్రధాన వ్యాధులయొక్కయు, వాని అంతర్భూతములగు 1000 రోగములయొక్కయు పుట్టుటకుకారణములను, అవి రాఁబోవులక్షణములను, వాని నిజస్వరూపములను, ఇట్టి యనేక విషయములన్నింటిచే రోగముల నిశ్చయించుట ఈగ్రంథము విపులముగ సూచించుచున్నది. మరియు శాస్త్రమర్యాదను దెలుపు మంచి పీఠికయు సంస్కృతభాషతోఁకూడిన రోగముల పేరులకు తెనుఁగు ఇంగ్లీషు పేర్లును వివరముగ సర్వజనోపయోగముగ వ్రాయఁబడి మంచి గ్లేజుకాగితముల మీద ముద్రింపబడి సుమారు 600 - పేజీలుఁకలిగి చక్కని కాలికో బైండు చేయబడియున్నది.

వెల పోష్టుఖర్చులుగాక రు. 3-0-0.

ద్వితీయ గుచ్ఛము

పథ్యాపథ్యము.

ఈ గ్రంథమునందు ప్రతిరోగియు నాచరింపఁదగిన పథ్యములగు నన్నము, కూరలు, పప్పులు, మాంసరసములు, శరీరవ్యాయామములు, వీనిలో నాచరింపఁగూడని యపథ్యములును మఱియు నాయా చికిత్సావసరముల పథ్యాఽపథ్యములగు వస్తి వమన విరేక స్వేద ప్రతిసారణాదిక్రియలయొక్క వివరణమును, రోగములు రాకుండ ఆరోగ్యముగనుండుటకై వసంతాది ఋతువులయందు నాయా ఋతుధర్మములననుసరించి యాచరింపఁదగిన యాహార విహారాది హితాహితములను బోధించెడు “వివరణ” మను నాంధ్రటీకతోడ ముద్రించియున్నది.

చందాదారులకు పోష్టుఖర్చులుగాక రు. 0-12-0.

ఇతరులకు ,, ,, 1-0-0.

మూఁడవగుచ్ఛము

ఆయుర్వేదపరిభాష.

ఇయ్యది హిందూవైద్యులకు జ్ఞాననేత్రమువంటిది.

ఈపుస్తకము చేతనున్న యెడల వైద్యశాస్త్రమున ఏసందేహము గలుఁగదు.

కషాయ కల్క, తైల, ఘృత, ఆసవ, అరిష్ట, మోదక, రస, రసాయనాదులు జేయువిధములను వానియందు జేర్పదగు ఓషధుల మొదలగువాని పరిమితిని, (అనగా తూనికను) దెలియజేయు మానపరిభాషలను, ఆహారము

నకు యోగ్యమగు ద్రవాద్రవాహారములను బోధించు పరిభాషలను; ఓషధులలో గ్రహించదగు నియమములను; పంచపల్లవ, పంచభద్రము మొదలగు సాంకేతికములును; వమనౌషధ, రేచనౌషధ, వ్యవాయౌషధ, వికాస్యౌషధాది భేదములను; స్వేదన, ఆశ్చోతనము మొదలగు కర్మలయొక్క భేదముల వివరమును అభావ ప్రతినిధివస్తువులను సూచించు పరిభాషలను వివరముగ జెప్పంబడియున్నయవి. ఈగ్రంథమును జదివినమీద యిందలి వుపయోగము అందరికి జక్కగ గోచరమగును.

చందాదారులకు పోష్టేజిగాక రు. 1-2-0.
ఇతరులకు ,, ,, 1-8-0.

ఆయుర్వేద (చరిత్ర) ము.

ఆయుర్వేదవైద్యము ఏకాలమునుండి ఆరంభమైనదియు, అందు ఏయే విషయములుగలదియు, వానివిభాగములును, అక్కాలమునగల శస్త్రవైద్యము యొక్క అభివృద్ధియు, ప్రకృతకాలమున భరతఖండమునందు ఆయుర్వేద మెట్లభివృద్ధికి దెచ్చుకొనవలసినదనియు ఇందు చక్కగ చర్చింపబడియున్నవి.

చందాదారులకు పోష్టుఖర్చులుగాక రు. 0-3-0.
ఇతరులకు ,, ,, 0-4-0.

అగస్త్యవైద్యము.

ఇందు దక్షిణదేశమున నభివృద్ధిగాంచిన యగస్త్యవైద్య సంప్రదాయము దాని ప్రాచీనత మొదలగునవి వివరముగ దెలియగలవు.

చందాదారులకు వెల అణాలు 3.
ఇతరులకు ,, 4.

శల్యతంత్రము.

(ఆయుర్వేదీయ శస్త్రచికిత్సాభ్యాసాదివిధి.)

దీనిని కనిపెట్టినరీతి ప్రాచీనత శస్త్రచికిత్సల స్వరూపము యంత్రములు శస్త్రములు వానిని బట్టుకొనురీతి వానిచే చేయదగిన శస్త్రకర్మభేదములు బంధనములు చరిత్రకారుల యభిప్రాయములు మొదలగునవి విపులముగ చర్చించబడినవి.

చందాదారులకు వెల అణాలు 3.
ఇతరులకు ,, 4.

వస్తికర్మ.

(ఇనిమా లేక పిచికారి.)

చరిత్ర వస్తిస్వరూపము అందు గొట్టముల భేదములు నిరూహ అనువాసన వస్తిభేదములు అందుజేరు వస్తుపరిమితి అర్హులు అనర్హులు వస్తివినియోగము ప్రచారము అభివృద్ధి మొదలగు విషయములను ఆంగ్లవైద్యమునందలి వస్తివిధమునకంటె నియ్యది అధికమని నిరూపించుట ఇత్యాది విషయములు గలవు ముఖ్యముగ దేశీయవైద్యులు చూడదగినది.

చందాదారులకు వెల అణాలు 3.
ఇతరులకు ,, ,, 4.

పై మూడుపుస్తకములు వక్కటేసారి చందాదారులకు ఈ ఏప్రియల్ మాసాంతమునకు బంపబడును.

అర్క ప్రకాశిక.

ఇందు ద్రావకముల జేయు ప్రక్రియలు మెండు అతిసులభముగ ప్రతి వస్తువునుండి ద్రావకముల దీసికొనవచ్చును. ఆంధ్రజనులు దీనినుండి ద్రావక సంబంధములగు ననేకవిషయముల దెలుసుకొనగలరు. రాగల మేమాసాంతమునకు సిద్ధమగును.

త్వరలో వెలువడును. త్వరలో వెలువడును.

చరకసంహిత—సుశ్రుతసంహిత.

ఆయుర్వేదవైద్య సంప్రదాయములు యేమాత్రము దెలియక యిచ్చవచ్చినట్లు వ్రాయబడిన తెనుగు టీకలవలెగాక సంప్రదాయ సిద్ధముగ అనేకతడవలు పాఠములు జెప్పియు జదివియు అనేక వ్యాఖ్యాతల యభిప్రాయముల ననుసరించియు అనుభవజన్యమగు స్వాభిప్రాయములను జేర్చియు విపులముగ తేటదెనుగున వ్రాయబడిన ఆంధ్రవ్యాఖ్యతోగూడిన చరక - సుశ్రుతములు విస్తారమగు నుపోద్ఘాతములతోడను ముద్రణము త్వరలో పూర్తియై ఆంధ్రసోదరులకరంబు లలంకరించును.

అందు సుశ్రుతము యంత్రములు, శస్త్రములు, శారీరకసంబంధమను ప్రసవసంబంధమగు చక్కని ప్రతిమలును జేర్చిన షుమారు మున్నూరు ప్రతిమలతోను కూడియుండును.

శారీరము.

Physiology. (ఫిజియాలజి)

ఇయ్యది చిరకాలముగ మా ఆయుర్వేదిక్ కాలేజియం దనాటమీ ఫిజియాలజీ బోధకులచే విరచితము. చర్మము, రక్తము, ఎముకలు, మాంసకోశము మొదలగువానిని బోధించు చిత్రప్రతిమలు షుమారు మున్నూరుగలవు.

ఆయా భాగములయందలి సాంకేతిక పదములకు ఆయుర్వేద వైద్యక సంస్కృతపదములును ఇంగ్లీషు పదములును వివరముగ సూచింపఁబడెను.

ఇంగ్లీషురాని ప్రతివారికిని మఱియు భాష తెలిసిన ప్రతిమనుజునికి మిక్కిలియుపయోగము. శైలిసులభము.

ఇట్టి గ్రంథమిదివరకు ఆంధ్రభాషయందు లేదు.

సంస్కృతాక్షరములతో ముద్రింపఁబోవు

ఆయుర్వేద గ్రంథములు.

ఆయుర్వేదసూత్రములు.	యోగానందనాథ విరచిత వ్యాఖ్యానసహితము.
భేడసంహిత.	మహర్షి భేడవిరచితము.
కల్యాణకారకము.	ఉగ్రాదిత్యాచార్య విరచితము.
యోగశతకము.	వరరుచివిరచితము (వ్యాఖ్యాసహితము)
ప్రశ్నోత్తరరత్నమాల.	అగ్నివేశ పునర్వసు సంవాదరూపము.
భేషజకల్పము.	చన్దనాచార్య వ్యాఖ్యాసహితము.
వాగ్భటమండనము.	పండితభట్ట నరహరివిరచితము.

చారుచర్య.	భోజమహారాజ విరచితము.
ఆయుర్వేదసారము.	రేవణసిద్ధవిరచితము.
ఆనందకందము.	మన్థానభైరవసిద్ధ విరచితము.
కాశ్యపసంహిత.	మహర్షి కశ్యపవిరచితము. (అతిప్రాచీనము)
శివతత్వరత్నాకరము.	కేరళిబసవరాజ విరచితము.
భేషజతర్కం.	ప్రాచీనము.
రసప్రదీపము.	ప్రాచీనము.
నాడీతంత్రము.	ప్రాచీనము.

మొదలగు గ్రంథములు అనేక గ్రంథముల సాహాయ్యమువలన నాయుర్వేదాశ్రమ పండితులచే జక్కగఁ బరిశోధింపంబడి ముద్రణమునకు సిద్ధముగ నున్నయవి.

మఱియుఁ బైగ్రంథములుగాని యింక నితరవైద్య గ్రంథములుగాని యెవరివద్దనైన నుండినయెడల మాకార్యాలయమునకు దయతోఁ బంపిన వందనములతో నందుకొని మాపుస్తకములతో సరిచూచుకొని పంపెదను.

మఱియు ముద్రణానంతరము ముద్రితమగు నొక గ్రంథమునుగూడ నుచితముగ బంపెదను.

వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్లు,
ఎ.వి.ఎస్., ఎ.ఎమ్.బి.,
ఆయుర్వేదాశ్రమం, 454, ఆచారప్పన్ వీధి,
జి. టి, మదరాస్.

టెలిగ్రాఫ్ అడ్రసు
"పండిట్" మదరాస్.

శ్రీరస్తు.

భరతఖండమునందలి కలకత్తా, బొంబాయి, బనారస్,

మొదలగు పత్తనములయందు జరిగిన చిత్రవస్తు మహాప్రదర్శనములయందు
బంగారు పతకములను, మొదటితరగతి యోగ్యతాపత్రములను
శ్రీ శ్రీ శ్రీ గద్వాలమహారాణిగారినుండి మహామారినివారకౌషధములకై
బంగారు పతకమును బొంది
శ్రీమత్పంచమజార్జిచక్రవర్తి సార్వభౌమునిచే "వైద్యరత్న" యను
బిరుదమునుబొందిన ఆయుర్వేదమార్తాండ, భిషఙ్మణి

పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. ఎస్.,

గారిచేత, శాస్త్రోక్తముగ తయారుచేయబడిన

ఆయుర్వేదీయౌషధములు.

ప్రమేహభంజని:—మధుమేహము, బహుమూత్రము అను క్రూర వ్యాధులను బోగొట్టి, యెట్టియవస్థలోనయినను రోగికి శ్రమ నివారణమును కలుగజేయుటకు నిశ్చయమునయిన యౌషధము. ఈ యౌషధమువలన గుణమునుగాంచిన గొప్పవారనేకులు దీనివలన తమకు కలిగిన అధిక ప్రయోజనమును కృతజ్ఞతాపూర్వకముగ నొప్పుకొనుచున్నారు. వెల రు. 2—8—0.

వజ్రదంతచూర్ణము:—ప్రతిదినము దంతధావనము జేసినయెడల దంతములనుండి రక్తము కారకుండ జేసి, దంత సంబంధమగు నితరవ్యాధులను నిర్మూలముచేసి దంతమూలములకు మిగుల దారుఢ్యము గలుగచేయును.
డబ్బా 1-కి 4 అణాలు.

వృష్యయోగము:—వీర్యవృద్ధినిచ్చి బలమును కలుగచేయుటయందు ఉత్తమోత్తమమయినది. మెదడునకు మెదడునందుండు నరములకును ప్రధానాద్యవయవములకును పటుత్వమును, రక్తవృద్ధిని, దృఢబలమును కలుగజేయుటయందిది సంజీవివంటిది. వె. డబ్బా 1-కి రు. 1—0—0.

పూజ్యపాదవటి:—నరముల నొప్పులను నరముల ఈడ్పులను పక్షవాతములను, చచ్చువాతములను, నిర్మూలముచేయును. హృదయమునకు మిక్కుటమగు బలమును గలుగజేయును. వెల సీసా - 12 - అణాలు.

పంచానన లేపము:—ఈ యౌషధము తామరను శుభ్రముగపోగొట్టి విడవకుండ నుపయోగించినయెడల, తిరిగి యెప్పటికి పొడచూపకుండచేయును.
వెల డబ్బా 1-కి 8-అణాలు.

సుఖవిరేచనవటి:—మాత్ర మినపగింజకంటె నధిక ప్రమాణముండదు అసహ్యములేకుండ సేవించదగినది. మలబద్ధకమును నివారించును. పసిబిడ్డలు కూడ నుపయోగింపనగును. వెల సీసా 1-కి 8-అణాలు.

అజీర్ణపంచాననము:—అజీర్ణమువల్ల కలిగెడు అనేక వ్యాధులలో జ్వరము, నిద్రలేకపోవుట, రొమ్ములో బరువు, నిస్త్రాణ, బలహీనము, కడుపునొప్పి యనునవి పోగొట్టుటకు రాజౌషధము. వెల డబ్బా 1-కి రు. 1.

తాంబూలవటి:—ప్రతిదినము తాంబూలముతో నుపయోగించుట కుద్దేశింపబడినది. మిక్కిలి బలమును కలుగజేయుటయేగాక, తాంబూలమునకు రుచిని పుట్టించి నోటిదుర్గంధమును పోగొట్టి, కంఠనాళములకును స్వరమునకును జీర్ణశక్తికిని సహాయముచేయును. 50 మాత్రలుగల సీసా 8-అణాలు.

కేశప్రసాదనతైలము:—శిరస్సు చల్లపడునట్లు చేసి వెంట్రుకలు ఊడిపోకుండ పెరుగుటను వృద్ధిచేసి, అకాలమున నెరవకుండునట్లుచేయును. మెరుగునూనెలకు బదులు దీని నుపయోగించుటచే కలిగెడు లాభము అసదృశము. వెల సీసా 1-కి రు. 1.

భృగువటి:—రెండురోజులలో సెగరోగములను పోగొట్టి మర్మస్థానమునుండి విషజల స్రావము నాపును దీర్ఘకాలమునుండి బాధించుచున్న వ్యాధియందు వారముదినముల సేవవలన రోగిని మిక్కిలి మంచిస్థితికి తెచ్చుట నిస్సంశయము. వెల 24 మాత్రలుగల సీసా 1-కి రు. 1—8—0.

చంద్రకల:—ఒంటికణతనొప్పులు, అన్నివిధములగు తలనొప్పులు, పడిశము, రొమ్ముపడిశము, కఫము, దగ్గు, సామాన్యవాపులు, కీళ్ళవాపులు మొదలగు వాటియందు దీనినిరుద్దినతోడనే, బాధ మాయమగును. ఇది ప్రతి యింటనుండదగిన కుటుంబౌషధము. వెల బుడ్డి రు. 0—8—0.

అశోకవటి:—స్త్రీల దురవస్థలను తొలగించుటకు అమూల్యమయిన యౌషధము. ఋతు సంబంధమగు నొప్పులను, ఇతరజబ్బులను, రజోగర్భాశయములు చెడుటవలన నేర్పడినవ్యాధులను మొదలంట రూపుమాపుటలో నిస్సందియము. వ్యాధినివారణమయినపిదప గర్భోత్పత్తియు సుఖప్రసవమును ఈ యౌషధ సేవవలన నేర్పడుచున్నవి. వెల సీసా 1-కి 12-అణాలు.

రక్తశోధక:—సవామేహములచేతను, రసదోషములచేతను, యింక ననేక కారణములచేతను, చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. పురుపులు, చీడ, తామర, మేహపొడలు, మొదలగు చర్మదోషములను నిర్మూలముజేయును, నోటిపూతలను, అపుడపుడువచ్చు కండ్లకలకను బోగొట్టును.
వెల బుడ్డి రు. 2—8—0.

అబలాసంజీవిని:—(స్త్రీలకుగలుగు మదమూర్ఛలకు సిద్ధౌషధము) యువతులగు స్త్రీలకు ననేక కారణములచే గలుగు అపస్మారములను, మూర్ఛలను, గర్భాశయదోషములను, పలువిధ మనోవికారములను, బోనిణచును. గర్భిణీ స్త్రీలు దీనిని సేవించిన గర్భాశయమునకు మిక్కిలి బలమును, సుఖప్రసవమును, గలుగంజేయును, మఱియు, ఇయ్యది స్త్రీలకేకాక మనుజ సామాన్యముగ సంభవించు మూర్ఛలను అపస్మారములనుకూడ నశింపజేయును.
వెల బుడ్డి రు. 1—8—0.

వృశ్చికదంశ నివారిణి:—తేలుకుట్టినచోట దీనిని రుద్దినయెడల, 5 నిమిషములలోనే కుట్టినచోటకూడ బాధలేకుండునట్లు జేయునని అనేక వేల మహనీయులు గొనియాడుచున్నారు. వెల బుడ్డి 0—8—0.

జంబీరరసాయనము:—(పైత్యములకు మంచిది.) నోట నీళ్లూరుట, తలతిరుగుట, రొమ్మునొప్పి, రొమ్ములోమంట, కడుపులో త్రిప్పుట, వాంతియగుట, పసరువెళ్లుట—ఈ మొదలగు పైత్యవికారములకు మిగులమంచిది. మఱియు, పైత్యాజీర్ణములకు, మిక్కిలి గుణకారి. వెలబుడ్డి రు. 0—8—0.

చ్యవనప్రాశన:—ఉబ్బసము దగ్గులను, క్షయదగ్గులను, సామాన్యపు పొడిదగ్గులను, రొమ్ముపడిశము వలన కఫము జాస్తిగానుండుటను, నివృత్తిజేయును, రొమ్మునకు, ఊపిరితిత్తులకు బలమును కలిగించును. క్షయరోగులంటివారి కసమానపుష్టిని శరీరమునకు శక్తినికలిగించును. బాలురకును, వృద్ధులు

నుగూడ సేవించదగును. బలమునకు దీసికొను చాపనూనెకంటె (Cod liver Oil) వేయిరెట్లు పనిజేయును. ఉబ్బసమువగయిరాలను రాకుండ కాపాడును.

వెల టిన్ను రు. 2—8—0.

అశ్వనివటి:—ప్రతిదినము వచ్చెడి జ్వరములను, దినమువిడిచి దినము వచ్చెడి జ్వరములను, వర్షాంతములవరకు విడువని జ్వరములను, బల్లలతోకూడిన జ్వరములనుకూడ నతిశీఘ్రములో మాయము జేయును. వెల బుడ్డి రు. 0-12-0.

మకరధ్వజ:— రోగసామాన్యములను రాకుండ జేయుటయందును, అనేక కారణములచేత బలహీనతనొందిన వారికి బలమును కలుగజేయుటయందును, హిందూవైద్యశాస్త్రమున నింతటి ఖ్యాతిగలమందు వేరొకటిలేదు. నియ్యది, బంగారు మొదలగు మిక్కిలి విలువగల పదార్థములచేత తయారు చేయబడినది. వెల తు 1-కి రు. 24—0—0.

7 డోసులమందు రు. 1—0—0.

సిద్ధ మకరధ్వజ:—పై మందువలనే, అత్యధికమగు బలమును, మెదడుకు నరములకు శక్తిని కలిగించును. మఱియు నపుంసక దోషములనుకూడ బోగొట్టును. నియ్యది, ముత్యములు, బంగారు, మఱియు యితర లోహములతో చేయబడిన యమూల్యౌషధము. వెల తు 1-కి రు. 80—0—0.

7 రోజులమందు రు. 5—0—0.

నారాయణతైలము:—పక్షవాతములు, చచ్చువాతములు, కీళ్ళనొప్పులు, వాపులు, శిరోవాతములు, దీనిని పైన రుద్దుటచేత నిర్మూలము చేయును. వెల బుడ్డి రు. 2—8—0.

నాడీవ్రణాంతక:— నారికురుపులకు వజ్రాయుధమువంటిది. గొప్ప వారనేకులు దీనిని యుపయోగించి దీనిపేరు సార్థకమనిరి.

వెల బుడ్డి రు. 0—12—0.

మాతులుంగరసాయనము:—(గర్భిణీ స్త్రీలకు సంజీవి) గర్భిణి స్త్రీలకు అనేక కారణములచే సంభవించు వాంతులు మొదలగు వ్యాధులను, బలహీనమును బోనణచును. మఱియు గర్భాశయమునకు బలమును కలుగజేయును. అధిక ప్రయాసచే ప్రసవించెడి స్త్రీలకు, బాధయనునది దెలియకనే సులభముగ ప్రసవముజేయుటలో, గర్భిణి స్త్రీలపాలిటికి సంజీవనియిదియే.

వెల బుడ్డి రు. 1—8—0.

వ్రణరోపణి:—గజ్జి, చీడ, పాసినపుండ్లు, కాలినపుండ్లు, వీనిని నిస్సంశయముగ నిర్మూలము జేయును. వెల డబ్బా రు 0—4—0.

వసంత కుసుమాకరం:—బహువిధ మూత్రవ్యాధులకును, మూత్రమందలిగల తీపు దోషములకును, ఆర్యవైద్యశాస్త్రమున సుత్తమతమౌషధమని ఘంటాపథముగ జెప్పంబడుచున్నది. మఱియు, మధుమేహ బహుమూత్రవ్యాధులచే గలుగు రాచ కురుపులను రాకుండజేయును. గుండెకాయకును, నరములకును, బలమునిచ్చుటలో దీనికి సరిపోల్చుటకు వేరొకయౌషధము మాకు గోచరముగాకున్నది.

వెల తు 1-కి రు. 30—0—0; 7 రోజులమందు రు. 5—8—0.

ఆత్రేయవటి:—కీళ్ళనొప్పులు, సవామేహవాతనొప్పులు, కీళ్ళవాపులు మొదలగు వానిని, విడువకుండెడు దీర్ఘకాలపు నొప్పులనుకూడ రూపుమాపును. వెల బుడ్డి రు. 0—12—0.

బాలసంజీవనివటి:—ఈ మాత్రలను ప్రతి నిత్యము రేపుమాపుకొకటి చొప్పున యుపయోగించిన, అజీర్ణములు, దోమువిరేచనములు, జలుబు, దగ్గు, జ్వరము, మొదలగునవి రాకుండయుండును. వచ్చిన నిర్మూలము జేసి ఆరోగ్యమును గలిగించును. పసిబిడ్డల సంరక్షణకుగాను ప్రతికుటుంబమున నుండదగినది.

వెల 50 మాత్రలుగల సీసా 1-కి రు. 0—8—0.

విచిత్రరత్న లేపం:— చాలాకాలమునుండి పీడించెడు సవాయి పుండ్లు, కొరుకుపుండ్లు, భగందర వ్రణములు, గండమాలా వ్రణములు, ప్రధానావయవమందలి వ్రణసామాన్యములు, స్త్రీల మర్మస్థలములయందలి వ్రణములు, మేహవ్రణములు, మొదలగువానిని శీఘ్రములో గుణము జేయును.

వెల డబ్బా 1-కి రు. 1—8—0.

కదళీకందపాకం:—రక్తవిరేచనములను, నోటివెంట, ముక్కువెంట పండ్లవెంట రక్తముపడుటను, రక్తవమనమును, రక్తకుసుమమును, శరీరతాపమును, ఎదురుఱొమ్ము అరకాళ్లు అరచేతుల మంటలను, మూత్రనాళమందలి పోట్లు మంటలను బోనణచును. సెగరోగులకుగల మూత్రపు చురుకునకును చాలామంచిది. పసిబిడ్డల కారశమూలకు సంజీవనియె!

వెల టిన్ను 1-కి రు. 1—8—0.

మృగమదవటి:—కస్తూరి మాత్రలుగల ఒక ఈసీసా ప్రతికుటుంబములో నుండవలసియున్నది. సకాలములో నీ మాత్ర లుపయోగింపబడిన యెడల జ్వరమును రాకుండ జేసికొనవచ్చును, మఱియు జలుబు, రొమ్ము పడిశము, సన్నిపాతములను బోగొట్టును. వెలసీసా 1.కి రు 1.

సిద్ధగంధక రసాయనమ్:—రక్తశుద్ధిని చేయుటయందీ యౌషధము నంగల అత్యద్భుతమగు గుణమునుబట్టి చర్మవ్యాధులు కొద్దిరోజులీ యౌషధ సేవవలన నివారణమగుచున్నది, ఏడుదినముల యౌషధమునకు వెలరు. 2-8-0

వాశారిష్టం:—జలుబుతో కూడినట్టిగాని, జలుబులేనట్టిగాని ఉబ్బసములను నశింపజేయును. క్షయరోగులకు, రొమ్ముపడిశములకు, ఊపిరితిత్తులకు జేరిన ప్రతివ్యాధికిని, రక్తపిత్తమునకును, రత్నమువంటిది.

వె. బుడ్డి రు. 1—0—0.

సౌరణపాకం:— రక్తముతో కూడిన మూలశంఖను అత్యద్భుతముగా కుదుర్చును. మఱియు మొలలతో కూడిన మూల జాడ్యమును కొంతకాలము సేవించిన నివర్తిజేయగలదు. వెల టిన్ను రు. 2—0—0.

స్వర్ణక్రవ్యాదరస:— చిరకాలమునుండియున్న అజీర్ణవాతములకు అమ్లపైత్యములకు అసమానమైనది. కడుపుబ్బరములను, పులితేపులను, బోనణచును. 7 రోజులమందు రు. 4—0—0.

స్వర్ణవంగం:—శుక్లనష్టములకు, స్వప్నస్ఖలనములకు, సంజీవివంటిది. మఱియు చిరకాలపు శగరోగములను ధ్వంసముచేయును.

7 రోజులమందు వెల రు. 4—0—0.

చందనబలాలాక్షాతైలము:—ఉబ్బసరోగము, క్షయరోగము, పురాణ జ్వరములు, పాండు, తలనొప్పులు, శిరోవాతములు, శరీరతాపము, [illegible] యును, ఈతైలముచే నొకటిరెండుతడవలు అభ్యంజనము చేసికొనిన గ[illegible]ను. వెల బుడ్డి రు. 2—0—0.

ఖండకూ[illegible]డలేహ్యము:—ఎండిపోవు శరీరస్వభావముగల బిడ్డలకు పెద్దలకును మాం[illegible]కు పుష్టిజేయును. క్షయము, ఉబ్బసము, పొడిదగ్గు, [illegible] మిగుల మేలుజేయును. ఊపిరితిత్తులకు మంచి బలమును గలుగ[illegible] వెల టిన్ను 1-కి రు. 2—8—0.

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లు,

ఎ. వి. ఎస్., ఎ. ఎమ్. బి., వారి

జీవామృతము.

హిందూదేశమందలి మంచిమూలికలచే తయారుచేయబడినది.

రక్తమును వృద్ధిజేయును
మేహవాతనొప్పులను బోగొట్టును
అన్నివిధములగు బలహీనములను అణచును
పాండురోగులకు మంచిది
గుండెదడను నివారణజేయును
గర్భకారకములను దురుమును
[illegible]లకు గర్భిణీలకు నుత్తమము
[illegible]నుబాలను వృద్ధిబరచును
[illegible]ర్భులకు మంచిది
[illegible]దడుకు బలము గలుగజేయును
[illegible]గములకు శక్తిని హెచ్చించును
[illegible]వ్యాధులకు ప్రాణమిత్రము
ప్రాణశక్తిని హెచ్చించును
క్షయరోగులకు మిగుల మంచిది
కాసరోగులకు అమృతము
గుండికాయకుమిక్కిలి బలమునిచ్చును
ఊపిరి తిత్తులకు అధిక బలముజేయును
ఉబ్బసరోగులకు మిగులహితము

వెలబుడ్డి 1-కి రు. 3-0-0.

12 బుడ్లు వెల రు. 34-0-0.

ప్యాకింగు పోస్టేజి వేరుగా నివ్వవలెను.

అమృతామలకతైలం

శిరస్సునకు కండ్లను సర్వదా కాపాడును
అన్నివిధ శిరోరోగములనుబోగొట్టును
పార్శ్వనొప్పులను దూరముజేయును
కణతనొప్పులను నిర్మూలముజేయును
పీనసరోగముల రానివ్వదు
మెదడుకు బలముజేయును
కర్ణరోగములను నశింపజేయును
కండ్లకు చలువజేయును
అపస్మారముల దూరముజేయును.
తలనరములకు బలమునిచ్చును
నేత్రరోగములకు హితము
మూర్ఛలను బోగొట్టును
తలమండును బోనణచును
వెంట్రుకలను నెరయకుండజేయును
విద్యార్థులకు సర్వదా హితము
వెంట్రుకలను పట్టుకుంచవలెబెంచును
యోచనజేయువారికి మిక్కిలి హితకరము
మాడుపోట్లను నిర్మూలముజేయును
చర్మరోగులకు మంచిజేయును
తలమంటలను మాన్పును
అధికనిద్రను తగ్గించును
నిద్రలేమిని బోగొట్టును
దీనిగుణములను ఔషధజ్ఞులకు దెలుసును

వెల బుడ్డి 1-కి అణాలు 12.

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లు

ఎ. ఎ. ఎస్. ఎ. ఎమ్. బి., వారి

ప్లేగుమందులు.

మహామారి (ప్లేగు) నుండి ఎంతమాత్రము భయములేదు

శ్రీ గద్వాల మహారాజాగారి మెప్పుచే బంగారు పతకమును బొందిన మాప్లేగు మందులను గడచిన పదునాలుగు వత్సరములుగ బర్మాలోను ఇండియాయందలి పలుభాగములయందును వుపయోగించి అనేక ప్రాణులు సుఖము బొందిరి.

ప్లేగుగల ప్రదేశముల దీనిని మేము చెప్పుప్రకారము సేవించుచుండిన ప్లేగు బాధ యెంతమాత్రము బాధించదు. చిన్నలు, పెద్దలు, గర్భిణి స్త్రీలకు కూడా నుపయోగించవచ్చును.

హైమాదిపానకం.

పెద్దసీసా 1-కి రూ. 1—0—0
చిన్నసీసా 1-కి 0—10—0

శతధౌతఘృతం.

పెద్దసీసా 1-కి రూ. 0—12—0
చిన్నసీసా 1-కి 0—8—0

కలరామందులు.

మాకలరామందులు అనేక మ్యునిసిపాలిటీల వారిచేత బొగడబడి యున్నవి.

ఈరాజధానిలో నీకలరావ్యాధికై నుపయోగించెడు మందులలో నెల్ల మా కలరామందులు శ్రేష్ఠమైనవని ఖ్యాతి వహించెను.

మామందులుకలచోట కలరా నియే నమ్మవచ్చును. మేము అనే జనులకు యిచ్చిచూచి దీనిమహి దెలిసికొనియున్నాము - అనుట శయోక్తిగా నెంచకూడదు. పసిబిడ్డ మొదలు పెద్దలకును, గర్భిణీస్త్రీ కూడా నుపయోగించనగును. ఇ మందులవలె మూత్రము బంధించు మొదలగు దుర్గుణములులేవు.

కర్పూరాద్యరిష్టం 0-8-0 }
విషూచిసంజీవని 0-4-0 } అ. 12

ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

ఆయుర్వేదాశ్రమం, జి. టి. మదరాస్.

2505

9508

END OF
TITLE